NATS Tax ID: 26-4194139

# America Telugu Sambaralu

***Organized by North America Telugu Society***
**New Jersey Convention and Exposition Center**
**July 1 - 3, 2011**

Call for Souvenir

భాషే రమ్యం - సేవే గమ్యం

"అమెరికా తెలుగు సంబరాలలో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొని సంబరపడండి"

## Invitation for Souvenir Articles in Telugu and English

"అమెరికా సంబరాల సంచిక" లో ప్రచురణార్థం

## తెలుగు మరియు ఇంగ్లీషు రచనలకు ఆహ్వానం

**LAST DATE TO RECEIVE ARTICLES: APRIL 15, 2011**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) వారు రాబోయే జులై 1-3, 2011 తేదీలలో Edison, NJ లో నిర్వహిస్తున్న "అమెరికా తెలుగు సంబరాలు" సందర్భంగా, కలకాలం నిలబడే ఒక మహత్తర సభా విశేష సంచిక (Souvenir) వెలువరించాలని తలపెట్టారు. అందులో ప్రచురణార్థం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితల నుండి మంచి రచనలను ఆహ్వానిస్తున్నాం. దాదాపు 250 పేజీలతో, సర్వాంగ సుందరంగా, తెలుగు భాషకీ, సాహిత్యానికీ, స్వదేశాంధ్ర, ప్రవాసాంధ్ర, విదేశాంధ్ర జీవిత ఇతివృత్తాలని ప్రతిబింబిస్తూ ఆలోచనలు రేకెత్తించే ఉన్నత స్థాయి కథలూ, కవితలూ, వ్యాసాలూ, సమాజ సేవలో తరిస్తూ స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగత, సంఘపరమైన వాస్తవ జీవిత గాధలూ, అందరినీ హాయిగా నవ్వించే చిత్ర విచిత్రాలూ, చతురోక్తులతో ఈ "అమెరికా సంబరాల సంచిక" ఎంతో ప్రతిష్టాత్మకంగా వెలువరించాలని మా ప్రయత్నం. అందుకు ఈ క్రింది సూచనల ప్రకారం మీ సహకారాన్ని, మీ సమర్పణలనూ ఆహ్వానిస్తున్నాం.

1. రచనలు ప్రధానంగా తెలుగులోనే ఉండాలి. But, articles in English are also accepted.
2. కథలూ, కవితలూ, వ్యాసాలలో అముద్రిత స్వంత రచనలకే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కేవలం మీ స్వంత బ్లాగ్ లో తప్ప, ఇతర వెబ్ సైట్లు, పత్రికలూ మొదలైన ఏ మాధ్యమంలో ప్రచురించ బడినా అంగీకరించబడవు. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, మీ రచనతో బాటు హామీ పత్రం జతపరచాలి. మంచి చమత్కారాలూ, వ్యంగ చిత్రాలూ, అందరూ హాయిగా నవ్వుకునే అంశాలకి ఈ నిబంధన లేదు. పేటికీ ఇతివృత్తం, నేపధ్యం, మాండలీకం, ఆధునిక వ్యావహారిక లేదా గ్రాంధిక భాష వంటి నిబంధనలు లేవు. కానీ, సభ్య సమాజ ప్రమాణాలని పాటించి తీరాలి.
3. ప్రచురణకు ఎంపిక విషయాలలో అన్ని నిర్ణయాలూ సంపాదక వర్గానివే. ఉత్తర ప్రత్యుత్తరాలకీ, సిఫారసులకీ ఏ మాత్రం తావు లేదు.

4. తెలుగు రచనలు వీలున్నంత వరకూ ఈ మెయిల్ లో, Unicode లో పంపించాలి. అనగా "గౌతమి" ఫాంట్స్ (Google, Baraha, Lekhini వగైరా), లేదా ఖచ్చితంగా PDF or JPEG లాంటి Image format లో పంపిస్తే మాకు వెసులుబాటుగా ఉంటుంది. లేదా తప్పదూ అనుకుంటే, చేతివ్రాత ప్రతులు కానీ, hard copy కానీ మామూలు పోస్టులో పంపించినా పరవా లేదు. ఎలా పంపించినా చేరవలసిన ఆఖరి తేదీ (April 15, 2011) లోపుగా మాకు అందిన వాటినే ప్రచురణకి పరిశీలిస్తాం. మీ రచనలు తిరిగి వెనక్కి పంపించడం వీలుపడదు.
5. అందరూ కలకాలం దాచిపెట్టుకునే ఆకర్షణీయమైన ఈ **"అమెరికా సంబరాల సంచిక"** కు వాణిజ్య ప్రకటనలు, శుభాకాంక్షలు తెలిపే వారు, ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించే దాతలూ చాలా అవసరం. ఇది మీకు సాధ్యమైతే దయచేసి క్రింద ఇచ్చిన చిరునామాతో శ్రీ దాము గేదెల గారిని సంప్రదించండి.

**LAST DATE TO RECEIVE ARTICLES: APRIL 15, 2011**

**Articles can be sent in any of the following methods**

Electronic Soft copies (Unicode documents, PDF, JPEG) may be sent to ALL of the following.


Chitten Raju Vanguri: vangurifoundation@gmail.com
Jonnavithula Sreenadh (sreenadh@shrutilaya.org)
Anantha Sudhaker Uppala (uppala19@gmail.com)

Postal Address to send hard copies
P.O. Box 1948
Stafford, TX 77497

Toll Free Fax # to send articles: 1-866 222 5301

For Advertisements in the Souvenir, please contact:
Damu Gedala (rgedala@yahoo.com), Phone: 856 577 7112


ఈ "సంబరాల సంచిక" గురించి మరిన్ని వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.


**Souvenir Coordinators**
Vijay Reddy (rxreddy@gmail.com),
Janani Krishna (jananikrishna@comcast.net)


**Please visit www.sambaralu.org for more details about the Conference**

"అమెరికా తెలుగు సంబరాలలో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొని సంబరపడండి"